# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 25 అక్టోబర్ 2024

Digital Edition


# జగన్ 'గార్డియన్' మాత్రమే..



ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్ అభిమానులకు సంచలన లేఖ రాశారు. 3 పేజీల బహిరంగ లేఖ రాసిన ఆమె.. అందులో సంచలన విషయాలు వెల్లడించారు. సాక్షి పేపర్, ఛానెల్లో తనపై ప్రసారం చేస్తున్న వార్తలపై క్లారిటీ ఇస్తూ.. ఇవీ వాస్తవాలంటూ కీలక వివరాలను వెల్లడించారు. మరి ఆ లేఖలో షర్మిల ఏం రాశారు.. ఏం పేర్కొన్నారు.. జగన్ గురించి ఎలాంటి విషయాలు బహిర్గతం చేశారు..పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలడు. అయినా వైయస్సార్ అభిమానులకు అన్న వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డికి లోకమంతా ఒకెత్తయితే', తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బ్రతికి ఉన్నన్ని రోజులు ఒకే మాట అనేవారు. 'నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం'. వైఎస్ఆర్ బ్రతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో, నలుగురు గ్రాండ్ చిల్డ్రన్కి సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమేనాన్న బ్రతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో, సరస్వతి అయినా.. భారతి సిమెంట్స్ అయినా.. సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా.. నలుగురి బిడ్డలకు సమాన వాటా ఉండాలి అన్నది వైఎస్ఆర్ మాండేట్. (ఒక్క సండూరు మినహాయించి). రాజశేఖర్ రెడ్డి బ్రతికి ఉన్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్ఆర్ హఠాత్తుగా మరణించారు. ఆ తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈ రోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు.'స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెప్పుకుంటున్న ఆస్తులు అన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బ్రతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈ రోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

ప్రజా గొంతుక డెస్క్

దేశ వ్యాప్తంగా విమానాలకు బాంబు బెదిరింపు కాల్లు వస్తుండటం సంచలనం సృష్టిస్తోంది. తాజాగా హైదరాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న ఇండిగో విమానంలో బాంబ్ పెట్టామని గుర్తు తెలియని వ్యక్తులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సిబ్బందికి ఫోన్ చేశారు. దీంతోఅప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రత సిబ్బంది విమానంలో తనిఖీలు చేపట్టారు. విమానంలో ఉన్న 130 మంది ప్రయాణికులు కిందకు దింపి తనిఖీలు నిర్వహించారు.. బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.. అనంతరం ఆ విమానం చండీగఢ్ కు బయలుదేరి వెళ్ళింది.బాంబు బెదిరింపు ఘటనపై అధికారులు విచారణ చేపడుతున్నారు. ప్రయాణికులు ధైర్యంతో ఉండాలని, భయపడాల్సిన పని లేదని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్టులో బాంబు పెట్టినట్లు ఎవరు కాల్ చేశారనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.




# కేసులు పెడితే భయపడేది లేదు

ప్రజా గొంతుక డెస్క్ ఇవన్నీ ప్రశ్నిస్తున్నందుకే మాపై కేసులు పెడుతామంటూ వ్యాఖ్యానిస్తున్నారు.. కేసులు పెడితే భయపడేది లేదని.. ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునే ఉంటామన్నారు కేటీఆర్. రైతు రుణమాఫీ, రైతు బంధు ఎందుకు ఎగ్గొట్టారని అడుగాతామని, ఆరు గ్యారెంటీల ఎందుకు అమలు చేస్తలేరో ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు పెంచుతున్నమని ప్రతిపాదన వస్తే బీజేపీ ఎందుకు మాట్లాడడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని రక్షణ కవచంలాగా బీజేపీ కాపాడుతుంటే రాష్ట్ర ప్రజలు చూస్తలేరా.. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ప్రజలు అమాయకులు అనుకోవడం రేవంత్ రెడ్డి అజ్ఞానమన్నారు. దేశంలో 'ఆయారాం.. గయారాం' సంస్కృతిని తీసుకువచ్చింది ఇందిరాగాంధీ కాదా అని ఆయన ప్రశ్నించారు. విద్యుత్తు వ్యాపరంగా ప్రభుత్వం చూడొద్దని.. బాధ్యతగా చూడాలన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్ర ఆదాయం పెంచి ఖజానా నింపాలని, కానీ.. పేద ప్రజలపై భారీ మోపి ఆదాయం దండుకోవడం కరెక్ట్ కాదన్నారు.అలంపూర్ నుంచి మొదలు పెడితే ఆదిలాబాద్ వరకు.. గ్రామ సచివాలయం నుంచి మొదలు రాష్ట్ర సచివాలయం వరకు.. రైతు నుంచి మొదలు రైస్ మిల్లర్ల వరకు.. కార్మికుని నుంచి మొదలు కాంట్రాక్టర్ల వరకు.. టీచర్ల నుంచి మొదలు పోలీస్ కుటుంబాల వరకు.. అవ్వాతాతల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు.. విద్యార్థుల నుంచి మొదలు విద్యావంతుల వరకు.. నిరుద్యోగుల నుంచి మొదలు ఉద్యోగుల వరకు..కాంగ్రెస్ ప్రజాపతినిధుల నుంచి మొదలు ప్రతిపక్ష నాయకుల వరకు... ఒక్కరా ఇద్దరా.. ముగ్గురా మూలకున్నా ముసలవ్వ మొదలు బడిపిల్లల దాక ధర్నాలు నిరసనలు చేస్తున్నారని చెప్పారు. "జనం నోటా ఆడా ఇడా అంతటా ఒకేటే స్లోగన్ వద్దురా నాయన కాంగ్రెస్ పాలన" అని విమర్శించారు. ముందు దగా-వెనక దగా.. కుడి ఎడమల దగా .. దగా.. కాంగ్రెస్ వచ్చింది-కష్టాలు తెచ్చిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# నీ అయ్యది ఏ పార్టీ కేటీఆర్

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలుసహజం కానీ హద్దు మీరొద్దంటూ కేటీఆర్ పై బండి సంజయ్ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ వ్యవహారం నచ్చకనే ప్రజలు బుద్ధిచెప్పారని, ఏది పడితే అది మాట్లాడటానికి మాకు సంస్కారంఅడ్డు వస్తుందన్నారు బండి సంజయ్. ఎవరి భాష ఏంటీ, ఎవరిసంస్కారం ఏంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు అనిఆయన అన్నారు. నోటీసులకు నోటీసులతోనే సమాధానం చెప్తాఅని ఆయన బండి సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ కు లీగల్‌నోటీసులు పంపిస్తా అని, కేటీఆర్ నీ అయ్య, నీ కుటుంబసభ్యులు వచ్చి డ్రగ్స్ పై సంబంధం లేదని గుండె మీద చేయివేసుకొని ప్రమాణం చేయమని చెప్పు అని ఆయన అన్నారు.పార్టీలు మారిన వాళ్ళు వ్యభిచారులు అయితే నీ అయ్యది ముందు ఏ పార్టీ కేటీఆర్ చెప్పాలని బండి సంజయ్ మండిపడ్డారు.. పార్టీ మారిన వాళ్ళు వ్యాబిచారులు అయితే నీ అయ్యను ఏ పేరుతో పిలవాలో కేటీఆర్ చెప్పాలని బండి సంజయ్ ధ్వజమెత్తారు. దీపావళి వరకు అరెస్టు చేస్తామని కాంగ్రెస్ అంటుందని, అరెస్టు చేస్తే మీ అంతు చూస్తామని బీఆర్ఎస్ అంటుందన్నారు. రెండు పార్టీలు ఒక్కటే, దోందు దొందే అని ఆయన అన్నారు. నువు కొట్టినట్టు చేయు, నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్టు కాంగ్రెస్ బీఆర్ఎస్ లు చేస్తున్నాయని బండి సంజయ్ అన్నారు.




# 50 పైసలు తిరిగి ఇవ్వనందుకు రూ. 15 వేలు జరిమానా



ప్రజా గొంతుక డెస్క్ చెన్నై వినియోగదారుల ఫోరమ్ లో యాభై పైసల వివాదానికి సంబంధించి ఒక కేసు ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కస్టమర్కు రావాల్సిన మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి విఫలమైన స్థానిక పోస్టాఫీసుకు రూ. 15,000 జరిమానా విధించబడింది. డిసెంబర్ 3, 2023న రిజిస్టర్డ్ లెటర్ను పంపించడానికి వచ్చిన పొలిచలూరు పోస్టాఫీసుకు గెరుగంబాక్కం నివాసి మనషా వచ్చినప్పుడు ఈ సంఘటన చోటు చేసుకుంది.: చెన్నై వినియోగదారుల ఫోరమ్ లో యాభై పైసల వివాదానికి సంబంధించి ఒక కేసు ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కస్టమర్కు రావాల్సిన మొత్తాన్ని తిరిగి ఇవ్వడానికి విఫలమైన స్థానిక పోస్టాఫీసుకు రూ. 15,000 జరిమానా విధించబడింది. డిసెంబర్ 3, 2023న రిజిస్టర్డ్ లెటర్ను పంపించడానికి వచ్చిన పొలిచలూరు పోస్టాఫీసుకు గెరుగంబాక్కం నివాసి మనషా వచ్చినప్పుడు ఈ సంఘటన చోటు చేసుకుంది. రిజిస్టర్డ్ లెటర్ సంబంధించి మొత్తం రూ. 29.50 కాగా మనషా కౌంటర్లో రూ. 30 చెల్లించాడని.. అతనికి 50 పైసలు కస్టమర్ కి రావాల్సి ఉంటుందని నివేదిక తెలిపింది. అయితే, పోస్టాఫీసుకు చెందిన సిస్టమ్ ఆటోమేటిక్గా ఫీజును రూ.30కి పూర్తి చేసిందని తెలిపింది. ఈ విషయంలో మిగిలిన మొత్తం తిరిగి ఇవ్వాలని కోరినప్పుడు, సాంకేతిక సమస్యల కారణంగా యాభై పైసలు ఇవ్వడానికి పోస్టాఫీసు నిరాకరించింది.విషయాన్ని సీరియస్ గా తీసుకున్న మనషా.. ఇండియా పోస్ట్ రోజువారీ లావాదేవీల వల్ల గణనీయమైన మొత్తంలో డబ్బు స్వాహా చేయబడుతుందని.. దాని ఫలితంగా నల్లధనం, జీఎస్టి రాబడి కూడా ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్లో ఫిర్యాదు చేసింది. ఈ విషయంలో 50 పైసల కంటే తక్కువ ఉన్న మొత్తాలను స్థిరంగా "విస్మరించారని" పోస్ట్ ఆఫీస్ పేర్కొంది. అటువంటి మొత్తాన్ని సమీప రూపాయికి పూర్తి చేయడానికి సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్ చేయబడిందని పేర్కొంది.యూపీఐ చెల్లింపుల కోసం వారి పే యు క్యూఆర్ కోడ్ సిస్టమ్ నవంబర్ 2023 నుండి తప్పుగా పని చేసిందని, మే 2024లో నిలిపివేయబడిందని పోస్ట్ ఆఫీస్ వివరించింది.

# కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా

ప్రజా గొంతుక డెస్క్ సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవుల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారు. ఈక్రమంలో నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదుకార్యక్రమంపై సీఎం చంద్రబాబు చర్చించారు.టీడీపీసభ్యత్వ కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎంచంద్రబాబు ప్రారంభించనున్నారు. రూ. 100 సభ్యత్వంతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా సభ్యత్వ కార్యక్రమాన్నితెలుగు దేశం పార్టీ రూపొందించింది.రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి ఉండవల్లి నివాసంలో చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. మూడు గంటల పాటు పదవులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొదటి ఫేజ్లో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో ఈ దఫా లిస్ట్ ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు.రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి ఉండవల్లి నివాసంలో చంద్రబాబు కసరత్తు ప్రారంభించారు. మూడు గంటల పాటు పదవులపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేశారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.



# గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం

జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దివ్య దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం ఐటీసీ పిఎస్పిడి వారి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష, రక్తహీనత ఉన్నవారికి ఎలక్ట్రో ప్రాసెస్ పద్ధతి ద్వారా ఉచిత చికిత్స కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో పాటు ఎంపీ పోరిక బలరాం నాయక్,రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మెన్ పోదేం వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐటీడీఏ పీవో రాహుల్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు కాంతారావు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్స్,తదితర అధికారులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శస్త్ర చికిత్స చేపించుకున్న వాళ్ళు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం:అక్టోబర్:25

యడవల్లి రంగశాయి రెడ్డి ఆధ్వర్యంలోకీ శే పుట్టా ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థం శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, చెన్నైవారిసహకారంతోబొక్కమంతలపహాడ్ గ్రామంలో గత నెల 28 నుండి ఈనెల 5వ తారీకు వరకు జరిగిన కంటి శస్త్ర చికిత్స కేంద్రంలోకంటి ఆపరేషన్ చేయించుకున్న వారు అందరూ కూడాఈనెల 27 (ఆదివారం) మరియు 28 (సోమవారం)తారీకు వరకునాడు బొక్కమంతలపహాడ్ గ్రామంలోఏర్పాటు చేసిన కంటి పరీక్షా కేంద్రానికి తప్పనిసరిగా వచ్చిడాక్టర్ల చేత కంటి పరీక్ష చేయించుకోవాలి. వారందరికీకూడా ఉచితంగా మందులు మరియు అద్దాలుఇవ్వబడుతాయి, కావున ఆపరేషన్ చేయించుకున్నవారందరూ కూడా తప్పకుండా రావాలని విజ్ఞప్తి. టీమ్ - బొక్కమంతలపహాడ్

# వన్యప్రాణి విభాగం ఇన్చార్జ్ రేంజర్ గాడి నరేందర్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ములుగు జిల్లా తాడ్వాయి మండలం వన్యప్రాణి విభాగం ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా,.ఏటూరు నాగారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డి నరేందర్ ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ గా గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ఈ కృష్ణవేణి మెడికల్ లీవ్ పై వెళ్లారు. దీంతో ములుగు జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఏటూరు నాగారం డిప్యూటీ డేంజర్ ఆఫీసర్ కు వన్యప్రాణి విభాగం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ గా ఆర్డర్ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లోకి చేరిన వైల్డ్ లైఫ్ ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ నరెంధర్ మాట్లాడుతూ ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్న వన్యప్రాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవుల చేష్టలతో అటవీ జంతువులు అంతరించిపోతున్నాయని, అంతరించిపోయే వన్య మృగాలను వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు అందరూ బాధ్యతగా సహకరించాలన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ






పజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: అక్టోబర్ :25

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిడమనూరు తాసిల్దార్ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

నిడమానూరు మండల కేంద్రం లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోయేది ఎలా అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందన్నారు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారు చదువులు ముందుకు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే ఉంచుకున్న విద్యా శాఖను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నా వద్దనే ఉంచుకున్నాను అని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్ డిగ్రీ పీజీ బీటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్ టి ఎఫ్, ఎం టి ఎఫ్ పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలలో వెలుగులు నిండుతాయని అన్నారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆలేటి చందు, వర్షిత్,సురేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం 8వమండమహాసభను విజయవంతం చేయండి.




వలిగొండ అక్టోబర్ 25 ప్రజా గొంతుక.ప్రతినిధి.

ఈనెల 29వ తేదీన మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగే సిపిఎం 8వ మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు ఒక ప్రకటనలో కోరారు సిపిఎం మండల మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభల జయప్రదం కోసం అందరూ ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు సిపిఎం 3 సంవత్సరాల కాలంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే కాకుండా గ్రామీణ స్థాయిలో నిరసనలు ఆందోళనలను నిర్వహించిందన్నారు, మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్య,ఆర్టీసీ బస్సుల సమస్య లాంటి వాటిపై పోరాడి ఫలితాలను సాధించిందని పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు లాంటి సమస్యలపై పోరాటాలు నడిపిందన్నారు రైతంగా సమస్యగా ఉన్న బునాది గాని కాలువ నిధుల,పనుల పూర్తి కోసం కొట్లాడి నిధులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు భవిష్యత్తు మరిన్ని ప్రజా పోరాటాలను నిర్వహించేందుకు అక్టోబర్ 29న నిర్వహించనున్న మహాసభకు వివిధ వర్గాల ప్రజలు వ్యాపారస్తులు తమ హార్దిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిచాలి. జిల్లా. కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్.



ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్. అక్టోబర్. 25.24.

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ఎల్. ఆర్. ఎస్. సర్వే పక్క సమాచారంతో నిర్వహించాలి. జిల్లా కలెక్టర్.



జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ అధికారులకు. సూచన.
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్. 25.24.

ఎల్.ఆర్.ఎస్. సర్వే పక్కగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ వార్డ్ నెంబర్ 1 లోని పలు భూముల ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,

ఎల్.ఆర్.ఎస్. పథకం సర్వే ను మార్గదర్శకాలకు అనుగుణంగా, వేగవంతంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రెవిన్యూ, మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా భూములను పరిశీలించాలని తెలిపారు. వివరాలను సర్వే యాప్ లో పొందుపర్చాలని తెలిపారు. పకడ్బందీ గా, పక్కాగా సర్వే చేపట్టాలని అన్నారు. ఏ రోజు కారోజూ నివేదికలను అప్ డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్, రెవిన్యూ, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



## జంతుక జంగయ్య కుటుంబాని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు మున్సిపాలిటి పరిధి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక జంగయ్య అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ డైరెక్టర్ పసుపులజంగయ్య గారితో కలిసి జంగారెడ్డిపల్లికి చేరుకొని జంతుక జంగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 5,000/- తక్షణ ఆర్థిక సహాయం అందించారు వివిధ మండలాల ముఖ్య నాయకులు, కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తాల్లా రవీందర్.రమేష్.ఫిరోజ్, కొండల్,ఖాదర్,ఎంగలి ప్రసాద్, శీను.తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి

తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో చింతకాయల నరసింహ అనారోగ్యంతో నిన్న మధ్యాహ్నం చనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి గారు ముత్తుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ దహన సంస్కారాల కోసం 3000 రూపాయలు ఆర్థిక సాయం స్థానిక నాయకుల ద్వారా అందించారు. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమి రెడ్డి భగవాన్ రెడ్డి గారు 2500 రూపాయలు ఆర్థిక సాహాయం చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలేబాల మైసయ్య నాయకులు భాస్కర్ రెడ్డి బాల్ రెడ్డి, చింతకాయల నరసింహ,వడ్ల ఆచారి, దుడ్డు శ్రీశైలం, జాజాల నరేష్, జాజాల శేఖర్, కాలె మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మేడిగడ్డ తాండకు 75000 వేల రూ"చెక్కులు మంజూరు



కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేసిన: కేఎన్,ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ గ్రామపంచాయతీ కి చెందిన ఇస్లావాత్.సోంల్ల కు 39000 రూ"లు సభవాట్.వెంకటయ్యకు 36000 రూ"లు ముఖ్యమంత్రి సహాయనిది మంజూరైంది. శుక్రవారం కె.ఎన్.ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేశారు. తాండకు చెందిన సోంల్ల కుమార్తె అనూష.వెంకటియా అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక సహాయం కోరుతూ అధికార పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ఆర్థిక సహాయం కోసం అర్జీ పెట్టుకోగా, అందుకు ప్రభుత్వం రూ.75000 వేలు మంజూరు చేసింది. ఈ మేరకు విజయ్ రాథోడ్ లబ్దిదారులకు అందజేయగా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జగన్,రాజ్ కుమార్,కిషన్.వశాంత్. రఘు,లక్ష్మణ్,భద్రు,కళ్యాణ్. కౌశిక్,పంతుల తదితరులు పాల్గొన్నారు

## ప్రజా చైతన్య యాత్రకు తరలిరావాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి



ప్రభుత్వం చేపట్టబోతున్న మూసి పునర్జీవనానికి మద్దతు తెలుపుతూ శనివారం ఉదయం 10 గంటలకు ప్రజా అవగాహన చేస్తూ చేపట్టబోయే ప్రజా చైతన్య యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ తరలిరావాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు యాత్ర భూదాన్ పోచంపల్లి.మండలం పిలాయిపల్లి చౌరస్తా నుండి. ముక్త అనంతరం. మూసి బ్రిడ్జి వరకు కొనసాగుతుందన్నారు

## గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలి



వలిగొండ అక్టోబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలని. వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఓబీసీ సెల్ చైర్మన్ దేగల అంజయ్య ఒక ప్రకటనలో అన్నారు గాదరి కిషోర్ స్థాయిని మించిన వ్యాఖ్యలు చేయడం సరికాదని మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు

## భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు పెన్సిల్లు పెన్నులు నోట్ బుక్స్ పలకలు పంపిణీ కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్గొండ జిల్లా :అక్టోబర్ :25

శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ అంగన్వాడి సెంటర్ టూ లో బాల బాలికలకు పెన్నులు పెన్సిళ్లు నోట్ బుక్స్ పలకలు ఇవ్వడం జరిగింది యొక్క కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ , శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ, రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్ , జిల్లా నాయకులు కామాల రాములు , జిల్లా నాయకులు సుల్తాన్ పురం మాజీ ఉపసర్పంచ్ నగేష్ , అంగన్వాడి టీచర్ మరియు ఆయాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కైసర్ నగర్లో నీటి సమస్య పరిష్కరించిన కోలన్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్లో ముస్లిం మైనారిటీలు గత నెల నీటి సమస్యని ఉందాని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకురాగా వెంటనే కమీషనర్ తో మాట్లాడి ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా బోరు వేయించి శుక్రవారం ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం మైనారిటీ సోదరులు నియోకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎం.డి లాయక్, సమీర్ ఖాన్, షఫీ, మధుసూదన్ రెడ్డి , శ్రీనివాసరావు,గఫ్ఫార్, అబ్బు ,రహీం,కలీం, అజయ్,వంశీ, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హత్యచారానికి గుర్రైన పాప కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

గత నాలుగు రోజుల కిందట బౌరంపేట్ వాసులు నాగరాజు దంపతుల 4 సంవత్సరాల కుమార్తె మీద అత్యాచారం గురవడం చాలా బాధాకరం. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా శుక్రవారం రెయిన్బో హాస్పిటల్ చేరుకొని పాప కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు మనో ధైర్యం కల్పించి అన్ని విధాలుగా అదుకుంటానని తెలిపారు.అదేవిధంగా నిందితుడికి కఠినంగా శిక్ష పడేల చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,125 డివిజన్ అధ్యక్షులు ఎం.డి లాయక్, మధుసూదన్ రెడ్డి , శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు , రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఐ.బి.ఎస్ పెద్దవూర మండల అధ్యక్షునిగా సీతారాం నాయక్ ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా: అక్టోబర్:25

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పెద్దవూర మండల అధ్యక్షుడిగా రమావత్ సీతారాం నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని యూత్ హాస్టల్ లో బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచంద్రనాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర నాయకులకు మరియు నియోజకవర్గ నాయకులకు పెద్దవూర మండల అధ్యక్షులు రమావత్ సీతారామనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎం.జె.పి.టి బాయ్స్ రామవరం విద్యార్థుల ప్రభంజనం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎం.జె.పి.టి బాయ్స్ రామవరం విద్యార్థులు, జిల్లా స్థాయి క్రీడలు అండర్ 17 మధిరలో ఈనెల 23, 24 వ తేదీలలో జరిగాయి. వీటిలో భాగంగా వాలీబాల్ లో రెండవ స్థానం సాధించారు. రన్నింగ్ 800 మీటర్ల లో రెండవ స్థానం, మరియు చెస్ గేమ్ లో రెండవ స్థానం సాధించారు అండర్ 17 వాలీబాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఏడుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. వీరిని ఎం జె పి ఆర్.సి.ఓ మేడం బ్యూలా రాణి, ప్రిన్సిపల్ నాజియా బేగం,ఏటీపీ ఫిరోజ్ సుల్తానా. డి.డబ్ల్యు .సార్ అభినందించారు. అతి తక్కువ సమయంలో పిల్లలకు అద్భుతమైన శిక్షణ ఇచ్చి ఇంతటి ఘన విజయానికి కారణమైన కోచ్ పి.ఈ.టి . సుధాకర్.యుగేందర్ (టి.జి.టి మ్యాథ్స్),ని పలువురు ప్రశంసించారు.





# రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం మహబూబ్

## నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ గండీడ్,అక్టోబర్ 25

రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అని మహబూబ్ నగర్, పరిగి. నియోజకవర్గం ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లోని కొమిరెడ్డిపల్లి గ్రామం నుంచి హన్వాడ మండలం లోని షేక్ పల్లి గ్రామం వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయల తో బిటి రోడ్డు నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను అందిస్తూ, వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె ఎం నారాయణ, హన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బొట్టు శ్రీను, యండి ఖలీం, పంచాయితీ రాజ్ డిఇ సంధ్య. మాజీ ఎంపిటిసిలు. మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ యుద్ధం మహాసభని విజయవంతం చేద్దాం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్రం రాములు మాదిగ,జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వై రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగలి వెంకట్ రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ,అధికార ప్రతినిధి బొమ్మిరెడ్డి పల్లి.మొగులయ్య మాదిగ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ఈనెల 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధం మహాసభను మాదిగ జాతి ముద్దుబిడ్డలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ధర్మ యుద్ధం మహాసభకు ఉమ్మడి కుల్కచర్ల మండలంలోని మాదిగ,మాదిగ ఉపకులాల నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు సూచించారు.ఈ ధర్మ యుద్ధ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ సాధించిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు.కాబట్టి మండలంలోని మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత యువశక్తి యువజన సంఘం మండల కోశాధికారి శివని చుక్కయ్య మాదిగ,కుల్కచర్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగళ్ల వెంకటయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ కులకచర్ల మండల ఉపాధ్యక్షులు బక్కని ఆనందు మాదిగ, పుట్టపాడు రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుర్ర బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,ఇప్పాయిపల్లి మొగులయ్య మాదిగ, పీరంపల్లి శ్రీనివాస్ మాదిగ,దగ్గుల సురేష్ మాదిగ,వార్ల హనుమంతు మాదిగ అంతారం,తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కొలమానం కాదు. అది కేవలం ప్రభుత్వ రాయతీలకు మాత్రమే.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం




ఆర్టికల్ 19 %రా%(1) ప్రకారం ప్రతి ఒక్కరికీ భావ స్వేచ్ఛ ప్రకటన హక్కుంది. అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వ రాయితీలకు మాత్రమే ఉపయోగ పడుతుంది. అక్రిడేషన్లు బ్రహ్మ పదార్థమైనట్లు, అవి ఉంటేనే జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి యొక్క ప్రాథమిక విధులను భంగం కలిగించడమే అవుతుంది.ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా లకు ఆయా జిల్లాల్లోని జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అక్రిడేషన్లు జారిచేస్తారు. సంస్థలో పని చేసే రిపోర్టర్లందరికి అక్రిడేషన్లు ఇవ్వరు. మరి అక్రిడియేషన్స్ లేని వారందరు రిపోర్టర్స్ కారా..? ఆయా జిల్లా కలెక్టర్లు, డి పి ఆర్ ఓ లకు ఆర్ ఎన్ ఐ పబ్లిషింగ్ యక్ట్ రూల్స్ వారికి తెలియవు అని మీ అభిప్రాయం. వారికి లేని అభ్యంతరాలు మీకెందుకు.నకిలీ రిపోర్టర్స్ అని నెత్తి, నోరు కొట్టు కుంటున్నారు. రిపోర్టర్లకి సంస్థ గుర్తింపు కార్డ్ ఉండగా నకిలీ అని ఎలా అంటారు%ొ%?రిపోర్టర్లకు వుండవలసింది ఆ సంస్థ జారి చేసిన ఐడి కార్డు.మావి పత్రికలు, ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు? వారికి లేని బాధ మీకెందుకు.సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి,కేంద్ర ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ మరియు లోగో ఇచ్చి న్యూస్ కొరకు పంపిస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు..?గమనించండి.ఒక ఛానల్ లో ఒక జిల్లాలో 100 మంది రిపోర్టర్లు పనిచేస్తారు. అయితే ఆయా జిల్లాల కలెక్టర్లు, డిపిఆర్ఓ లు ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి కొందరికి మాత్రమే అక్రెడిటషన్ కార్డులను మంజూరు చేస్తారు.

# కీసర108 అంబులెన్స్ ను అకస్మిక తనిఖీ

## మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్

ప్రజాగొంతుక న్యూస్ అక్టోబర్ 25, కీసర.



మేడ్చల్ జిల్లా, కీసర మండల పరిధిలోని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కీసర 108 అంబులెన్స్ వాహనాన్ని అకస్మిక తనిఖీ చేసారు, మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, అంబులెన్స్ లో ఉన్న రికార్డ్స్ పరిశీలించి, కీసర మండల ప్రజలకు అందుతున్న అత్యవసర సేవల గురించి సిబ్బందిని ఆరా తీశారు, అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును ఈ.ఏం.టీ రవిని అడిగి తెలుసుకున్నారు, ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసుకొని, మందుల స్టాక్ రికార్డ్స్ ను పరిశీలించారు, ఎలాంటి అత్యవసర ఏర్పడిన ప్రజలకూ మన అంబులెన్స్ సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని కీసర 108 సిబ్బందికి సూచనలు చేశారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రలకు తక్కువ సమయంలో అంబులెన్స్ అందుబాటులో ఉండాలి అని సిబ్బందికి సూచనలు చేశారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు వైద్యం చేయడానికి అవసరమైన అన్ని రకాల వైద్య పరికరాలు, ఎమర్జెన్సీ మందులు అంబులెన్స్ లో అందుబాటులో ఉంచడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర108 సిబ్బంది ఈ, ఎం.టీ చిత్రం రవి, పైలట్. ఆంజనేయులు పాల్గోన్నారు.

# వైట్ నాగారం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బెక్కంటి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని వైట్ నాగారం రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ తో కలసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించి, పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాల పరిశు భ్రత పలువురికి ఆదర్శమని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు కె. దశంబాబు, ఆర్. వి. మోహనా చారి ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాల అవసరాలు విద్యార్థుల అవసరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వర్క్ పుస్తకాలు అవసరమని తెలియపరచగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు వర్క్ పుస్తకాలు అందజేసే విధంగా కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, వంటశాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జి. దుర్గారావు , ప్రధానోపాధ్యాయులు దశంబాబు, మోహనా చారి, సౌజన్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పలు సలహాలు సూచనలు

ప్రజా గొంతుక /కేసముద్రం /అక్టోబర్ /25



కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో వానాకాలం 2024 పంటల పునః పరిశీలన కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి ఎన్ విజయనిర్మల పలు పంటల క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, వారు మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రతి సీజన్లో వారు సాగుచేసిన వ్యవసాయ పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని వారు సూచించారు, ప్రతి వానాకాలం మరియు యాసంగి సీజన్లో రైతు సోదరులు,తప్పనిసరిగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని కోరారు.అలా చేయని సమక్షంలో పంట ఉత్పత్తులు అమ్మే సమయంలో రైతు సోదరులకు ఇబ్బందులు కలుగుతాయని,కావున రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని వారు సూచించారు, అదేవిధంగా ప్రస్తుతము వానాకాలం మరియు యాసంగి సీజన్లలో సాగు చేసిన పంటలలో వివిధ పురుగులు తెగులను గమనించి, వాటి నివారణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాధికారి బి వెంకన్న , వ్యవసాయ విస్తరణ అధికారి మంగ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# వరి పంట నష్టాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

ప్రతి రైతుకి నష్టపరిహారం అందిస్తాం అని హామీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం:అక్టోబర్:25





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలో గుంటకగూడెం , ముప్పారం గ్రామాలలో అకాల వర్షాల కారణంగా జరిగిన వరి పంట నష్టాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆధైర్యపడకండి అధికారులకు మరియు ప్రభుత్వానికి తెలియజేసి నష్టపోయిన ప్రతి రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం నందికొండ మట్టారెడ్డి నూకల వెంకట్ రెడ్డి బొల్లం శ్రీనివాస్ యాదవ్ ముప్పరం మాజీ సర్పంచ్ వెంకట్ రమణ గుంటకగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తర్రి నరసింహ ముప్పరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లంపెల్లి మైసయ్య మండల యూత్ నాయకులు పగిళ్ళ శివ కోటేష్ శెట్టి వీరేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్లపై ఎమ్మార్వో కి వినతిపత్రం

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం




మండలంలోని స్టోన్ క్రషర్లపై లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సిపిఐ మండలం కమిటీ ఆధ్వర్యంలో క్రషర్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురించి స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా స్టోన్ క్రషర్ యజమానుల తవ్వకాలు జరుగుతున్నాయని నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్లు చేస్తూ తవ్వకాలు చేపడుతున్నారని వాపోయారు. భారీ పేదలకు ఇండ్ల పెచ్చులు కూడుతున్నాయని అలాగే గోడలు బీట్లు వాడుతున్నాయని ఆవేదన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం నాయకులు ఆనంద్ ,మౌనిక ,జ్యోతి,జయమ్మ,లావణ్య పాల్గొన్నారు

## సదర్ సమ్మేళనానికివిరాళంఅందజేత



ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/బొమ్మలరామారం

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లో జరిగే సదర్ సమ్మేళనకు శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు, ఈశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ కూకుట్ల ఈశ్వర్ యాదవ్ 21 వేల రూపాయల విరాళం శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు యాదవులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు మహాకవి దాశరథి......

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.........**

**ఆయన జీవితం భావితరాలకు ఆదర్శప్రాయం**

**వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక**





తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని తెలంగాణ ప్రాంతంలోను ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి అని చెప్పారు దాశరథి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు నేటి తరానికి కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం దేశానికే ఆదర్శ ప్రాయమన్నారు.తెలంగాణ జాతిని జాగృతం చేసిన ప్రజాకవి దాశరథిని ఆయన కొనియాడారు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కవులు, కళాకారులు విద్యార్థులు, పాదదర్శకంగా మరింత సేవలందించాలని ఎస్పీ అన్నారు. శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై దాశరథి శతజయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక "పునాస" సంచికను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమ మరియు కవులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంతా విముక్తికి ఊపిరి పోసిన మహనీయుడని అన్నారు ఆ సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబంలో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర, ఆంగ్లం ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని చెప్పారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం మహెూంద్రయం అమృతాభిషేకం ఆయనను మహా కవిగా నిలబెట్టాయి. పద్యం,వచనం, గేయం, నాటకం, కథ అనువాదం, మున్నగు ప్రక్రియలలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించారు. రాష్ట్ర కేంద్ర సాహిత్య అవార్డులతో పాటు "కళాప్రపూర్ణ" గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారు. వందలాది సినిమా పాటలకు ప్రాణం పోసిన దాశరథి "ఆచల్లని సముద్ర గర్భం" అనే ప్రబోధాత్మకగీతం ఎంతోమందిని ఆలోచింపజేసి ధ్రువతారల నిలిచిందని ఎస్పీ అన్నారు. దాశరథి జీవితం సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు.గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు పూలరంగు పూలరంగు దాని గురించి నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. ఎన్. సి.సి విద్యార్థులను గురించి ఉద్దేశిస్తూ స్వాగతం పలికిన విధానానికి వారిని అభినందించారు. చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా చక్కగా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు.వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు ఈకార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బదేసాబ్ మరియు సాహిత్య వేత్తలు డా.నాళేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి,అర్థ చంద్రప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి,డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జు మల్లయ్య,యం.రంజిత్‌కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అశ్రీత ఎన్జిఓ ఆధ్వర్యంలో బాల కార్మికుల, బాల్య వివాహాలపై నిర్మూలన అవగాహన కార్యక్రమం



ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంగళ్ ఆర్ట్ ఎస్సై అస్లాం ఖాన్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

గుఫ్ఫా మందిర్ వద్ద అశ్రీత ఎన్జిఓ ఆధ్వర్యంలో బాల కార్మికులు, బాల్యవివాహాలు, బాలల వ్యాపారం, బాలలపై దుర్వినియోగం వంటి సమస్యలపై అవగాహన కల్పించే బస్తీ మీటింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మగాళఘాట్ ఎస్ఐ అస్లాం ఖాన్, వార్డ్ కమిటీ సభ్యుడు శేఖర్ రెడ్డి, బస్తీ లీడర్ శివన్న, అశ్రీత టీం సభ్యులు బాలమణి, యశోద తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అస్లాం ఖాన్ పిల్లల భద్రతపై మాట్లాడి, వారికి అందుబాటులో ఉన్న చట్టాలు మరియు రక్షణ నిబంధనలను వివరించారు. శేఖర్ రెడ్డి పిల్లల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేయగా, శంకర్ పిల్లల చదువుకు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా బస్తీ ప్రజలకు బాలల రక్షణ, విద్య మరియు అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించడంలో అశ్రీత ఎన్జిఓ కృషి చేసింది, మంచి మార్పుకు ప్రేరణ కలిగించింది.

## జిల్లాలో21వపశుగణనసర్వేనుపకడ్బందిగానిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..........

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ పశు గణన సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను మొబాయిల్ యాప్ ద్వారా గణించాల్సి ఉంటుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే సిబ్బందికి పశువుల సమగ్ర సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళ, కుక్కలు మొదలైన పశువుల లెక్కలు తేలాల్సి ఉంటుంది. అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్. ఒ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..........

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ పశు గణన సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను మొబాయిల్ యాప్ ద్వారా గణించాల్సి ఉంటుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే సిబ్బందికి పశువుల సమగ్ర సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళ, కుక్కలు మొదలైన పశువుల లెక్కలు తేలాల్సి ఉంటుంది. అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్. ఒ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :



జిల్లా కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ ముంతాజ్ తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.ఆత్మకూర్ ఎస్ మండలం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అరేంపుల రాములు చిన్న కూతురు మిర్యాల సంతోష భవానికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రేషన్ డీలర్ ముంతాజ్ తన వంతు సహయంగా 30వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు, షేక్ ఖాజా,పి.నాగయ్య, బి.శైలజ, ఏపూరు రేషన్ డీలర్ వెంకన్న అసోసియేషన్ తరపున ముంతాజ్ ను అభినందించారు.

## విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన దాస్ సేవా సమితి


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని తూప్రాన్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాస్ సేవా సమితి వారు 110 మంది విద్యార్థినీ విద్యార్థులకు వైట్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాస్ సేవా సమితి ప్రతినిధి నరేష్, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగరావు దాస్ సేవా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# అయోడిన్ లోపం నివారణ వారోత్సవం కార్యక్రమం

అయోడిన్ ఉప్పునే వాడాలి - డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి
ప్రజా గొంతుక అక్టోబర్ 25 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో ములకలపల్లి మండల హెడ్ క్వార్టర్ లో గల కస్తూర్బా విద్యాలయంలో మరియు టిఎస్ డబ్ల్యూ ఆర్ జేసి గర్ల్స్ కాలేజీలోనూ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంపు లో చిన్న చిన్న రుగ్మతలకు లోనైన విద్యార్థులకు ట్రీట్మెంట్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ.విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం మరియు ప్రస్తుతం అక్టోబర్ 21 నుండి జరుగుతున్న అయోడిన్ లోపం వల్ల ఏర్పడే రుగ్మతల నివారణ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు కూడా అయోడిన్ లోపం గురించి వివరించడం జరిగింది.అందరు అయోడిన్ ఉప్పుని వాడాలని అయోడిన్ ఉప్పుని ప్రతి ఒక్కరూ వాడుకోవడం వల్ల చిన్నచిన్న రుగ్మతలను పోగొట్టువచ్చుని విద్యార్థులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ సీతమ్మ,పిహెచ్ఎన్ దయామణి,హెచ్ఎస్ శ్రీకృష్ణ,ఏఎన్ఎం విజయలక్ష్మి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# లెమెన్ ఇవాంజెలికల్ పెలోషిఫ్ మినిస్ట్రీస్ వారి బ్యూటిపుల్ బుక్స్ క్రైస్తవ పుస్తక ప్రదర్శన గొప్ప ప్రారంభోత్సవం





రెవ. డా. యం.ప్రభుదాస్ బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు రెవ. డా. పి. జాన్ మార్క్
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

పబ్లిక్ క్లబ్ ఆడిటరియం,సూర్యాపేట పట్టణ కేంద్రం నందు లెమెన్ ఇవాంజెలికల్ పెలోషిఫ్ మినిస్ట్రీస్ వారి బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై వారి క్రైస్తవ పుస్తక ప్రదర్శన ను బ్రదర్ సూరపెల్లి డేవిడ్ మరియు ఎల్. ఈ. ఎఫ్ సహోదరులు ఏర్పాటు చేయగా నేడు ప్రారంభించిన రెవ. డా. యం. ప్రభుదాస్ ( సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ ) బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు (మన్నా చర్చ్ ) రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ. యం. ఈ. చర్చ్ ) రెవ. మిట్టగడుపుల హాజర్య (స్మిర్ణ చర్చ్ ).ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నేల 25 నుండి 29 (శుక్రవారం నుండి మంగళవారం )వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు అరుదైన అవకాశం మీ ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయకరమైనా వివిధ భాషలలో మరియు వివిధ ప్రతులలో బైబిల్ గ్రంధములు, కామెంట్రీలు, భక్తుల జీవిత చరిత్రలు, యవ్వనులకు, పిల్లలకు ఉపయోగకరైన బైబిల్ కథల పుస్తకములు, గిఫ్ట్స్, బైబిల్ కవర్స్ స్టిక్కర్స్, వాల్ టెక్స్ మొదలైనవి ప్రత్యేక తగ్గింపు ధరలకు లభిస్తాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్స్, జిల్లా ఉపాధ్యక్షులు బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,పాస్టర్ జె. రాజా బాబు,పాస్టర్ జె. వై. వి. రమేష్ బాబు,రెవ. డా. సాయిని జాకబ్, పాస్టర్ కరుణాకర్,పాస్టర్ నకిరేకంటి దేవదాస్, రెవ. డా. పంది మార్క్, చివ్వేంల మండల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, దైద రవి కుమార్,రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,పద్మారావు,పాస్టర్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో సమావేశాన్ని బహిష్కరించిన రైతులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్ప



ఆర్డిఓ సమక్షంలో చౌటుప్పల్ ట్రిబుల్ ఆర్ సమావేశం ఉండడం తోటి చౌటుప్పల్ లో ఉన్న ప్లాట్ యజమానులు రైతులు ట్రిబుల్ ఆర్ భూములు ఇవ్వము అని చెప్పి ఆర్డిఓ సమావేశాన్ని బైకార్డ్ చేయడం జరిగింది. అదేవిధంగా దివిస్ ఫార్మ కంపెనీ వల్ల రైతులు నష్టపోతున్నాం.కనుక వెంటనే దక్షిణం వైపు 40 కే ఎం పై ఎలా ఉందో ఉత్తరం కూడా 40 కిలోమీటర్ల దూరంలో అలన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీ రెండు బాగాలే విడిపోతున్నది హెచ్ఎండిఏ ప్లాట్లు పోతున్నాయి .గృహాలు పోతున్నాయి కనుక సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి ట్రిబుల్ ఆర్ అభివృద్ధికి మేము అడ్డు కాదు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు చొరవ తీసుకొని మా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. బహిరంగ మార్కెట్ రేటు ఇస్తే మేము భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం మాకు భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి కి చౌటుప్పల్ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు బురుగు కృష్ణారెడ్డి గారూ భూ బాధితులు దబ్బటి రాములు గౌడ్, జాల శ్రీశైలం, జాల వెంకటేష్, సందగల్ల మల్లేష్, బోరే ప్రకాష్ రెడ్డి,రైతు మహిళలు పాల్గొన్నారు బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఫబ్బు శివ గౌడ్, వేణు యాదవ్ గుజ్జుల సురేందర్ రెడ్డి, వెంకటేష్, నరసింహా చింతల ప్రభాకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి మునుకుంట్ల సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు సరికాదు

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సరియైనదికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పరిధిలో రవికుమార్ మాదిగ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి ఆదేశానుసారం ఈనెల 26 న ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని కోరారు. వచ్చే నెల మూడో తారీఖున జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి మండల జిల్లా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విజ్ఞప్తి మేరకు ఎస్సి ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు రాష్ట్రాలవారిగా విభజన చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఈ తీర్పును అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి మాట మార్చి వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ నియామకాలు చేయడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పటికైనా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని,అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా 12 లక్షల రూపాయలు దళిత కుటుంబాలందరికి అందించాలని సి .ఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాణ విజ్ఞప్తి చేయుచున్నాన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్యమాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, హుజూర్నగర్ నియోజకవర్గ పెద్ద పంగ కాటయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంతాపై భూ పట్టాదారులు కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి పాత్ర ఏమిటి

రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న సంత
ప్రజా గొంతుక



పెబ్బేరు మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే సంత తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద సంతగా పేరొందింది.. కానీ ఏం లాభం రాజకీయ నాయకుల మధ్య ఇప్పుడు నలిగిపోతుంది.. నేను పేరు తెచ్చుకున్న కానీ నన్ను కాపాడలేకపోతున్నారని పెబ్బేరు సంత ఒకవైపు కొట్టుమిట్టాడుతూ నలిగిపోతుంది ఎవరు ఏం చేస్తున్నారో ఎవరు ఏం చేస్తారో తెలియదు కానీ 100% పెబ్బేరు సంత కన్నీరు కారుస్తుంది శుక్రవారం ఉదయం పెబ్బేరు సంత పై భూ పట్టాదారులు కాకుండా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి పాత్ర ఏమో ఎవరికి అంతుచిక్కడం లేదు.. భలేవుతోందా.. బలి చేస్తుంద్ర..పెబ్బేరు పట్టణ ప్రజలు అయోమయంలో పడుతున్నారు..చివరికి కాపాడతారో కాళ్లతో తన్నుతారో.. చివరి వరకు వేచి చూద్దాం.. వనపర్తి జిల్లా పెబ్బేరులో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన సంత భూమిలో పట్టాదారులు కాకుండా రియల్ వ్యాపారి అయిన ఒకరు తన బలగంతో సంత స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని చూడగా పెబ్బేరు ప్రజలు, సంత కాంట్రాక్టర్లు,పరిరక్షణ సమితి సభ్యులు మూకుమ్మడిగా అడ్డుకున్నారు. రియల్ వ్యాపారి సంత స్థలం తనదంటూ కొందరు తన వెంట తెచ్చుకొని శుక్రవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో దర్జాగా హద్దులు పాతేందుకు సిద్ధమ్యారు. జేసీబీలు, హిటాచీలు, టిప్పర్లు తెచ్చుకున్నారు. సంత బాటకు ఒక పక్కన కంకరను పోశారు. ఇదంతా గమనించిన ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు, కాంట్రాక్టర్లు, వివిధ పార్టీల నాయకులు అక్కడికి చేరుకొని ఆ పనులను అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన రియల్ వ్యాపారి తన మనుషులతో అడ్డుకోవడానికి వచ్చిన వారిపై ఉసిగొలపడంతో కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. రాళ్లతో దాడి చేశారు. గొడవ పెద్దదవుతుందని గ్రహించిన రియల్ వ్యాపారి అక్కడి నుంచి తన వాహనంలో పత్తా లేకుండా వెళ్లిపోయాడు. అక్కడి నుంచి పెబ్బేరు సుభాష్ చౌరస్తాకు వచ్చి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం పెబ్బేరు ప్రజలు, సంత కాంట్రాక్టర్లు, పరిరక్షణ సమితి సభ్యులు పెబ్బేరు పీఎస్లో కంప్లైంట్ ఇచ్చారు. దేవుడి భూమి దేవుడికే చెందాలని, ఇతరులు వచ్చి దానిని కబ్జా చేయకుండా చూడాల్సన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని, సంత స్థలానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# శరవేగంగా కొనసాగుతున్న రొంపిమళ్ల యండపల్లిగట్టు రోడ్డు నిర్మాణ పనులు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్
ప్రతినిధి.మంద అశోక్



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేస్తున్న రైతులు.మధిరనియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా మధిరలోని పలు అంతర్గత రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క భారీగా నిధులను మధిర నియోజకవర్గానికి మంజూరు చేశారు. దీనిలోను భాగంగా ఎంతో కాలంగా నడిచేందుకు దారి లేకుండా బాధపడుతున్న రొంపిమళ్ల గ్రామ రైతన్నల సమస్యలను గుర్తించిన డిప్యూటీ సీఎం సుమారుగా 2 కోట్ల 80 లక్షల రూపాయలను మంజూరు చేసి పనులను ప్రారంభించి వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినందుకు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# మంచిర్యాల నుండి మహారాష్ట్రకు రహస్యంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం రాత్రి పూట కార్ లో ప్రాణహిత పరిసర గ్రామాలకు తరలిస్తూ, అర్థ రాత్రి సమయంలో నాటు పడవల సహాయంతో మహారాష్ట్ర కు పక్కా సమాచారం తో మాటు వేసి పట్టుకున్న రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు. సుమారు 40 వేల రూపాయల విలువ గల మద్యం పట్టివేత, ఒక స్విఫ్ట్ డిజైర్ కార్ స్వాధీనం.రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ . ఎమ్. శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) ఆదేశాల ప్రకారం గురువారం రాత్రి టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న కోటపల్లి ఎస్సై రాజేందర్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిసి మంచిర్యాల నుండి మహారాష్ట్రకు కారులో రహస్యంగా తరలిస్తున్న అక్రమ మద్యాన్ని , కోటపల్లి మండలం సిర్సా గ్రామ ప్రాంతంలోని ఫెర్రీ పాయింట్ వద్ద పక్కా సమాచారం మేరకు ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు నలభై వేల రూపాయల విలువ గల మద్యం లభించింది.పోలీసులు విచారణ చేయగా, కార్ డ్రైవర్ కిరణ్ దాన్ని మంచిర్యాల లోని లక్ష్మి బాలాజీ వైన్స్ లో తీసుకున్నట్టు, దానిని రహస్యంగా ప్రాణహిత పరిసర ప్రాంతాలకు తరలించి, అర్ధరాత్రిపూట నాటు పడవల ద్వారా మహారాష్ట్రకు తరలించి, అధిక ధరలకు అమ్మడం ద్వారా ఎక్కువ లాభాలు గడిస్తానని పట్టుకున్న నిందితుడిని , స్వాధీనపరుచుకున్న మద్యాన్ని ,కార్ ను తదుపరి విచారణ నిమిత్తం కోటపల్లి పోలీస్ స్టేషన్కు తరలించినారునిందితుడి వివరాలు: పెండ్యాల కిరణ్ రాజన్న , వయస్సు: 36,సిర్సా గ్రామము, కోటపల్లి.

# కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసిన







## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ అక్టోబర్ 25**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కొమిరెడ్డిపల్లి గ్రామం నుండి షేక్ పల్లి గ్రామం వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలతో బిటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేయకుండా శిలాఫలకాల వరకే పరిమితం అయ్యారని ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గండీడ్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. సల్కార్ పేట్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.వెన్నచెడ్, సాలార్ నగర్ చెరువులలో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ చేస్తుందని అన్నారు.అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయితదని అన్నారు. త్వరలోనే రైతులకి ఎకరాకి 7,500 రైతు భరోసాని అందజేస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో ప్రకటించిన 6 గ్యారంటీలను అన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,పీసీసీ సభ్యులు నరసింహారావు,పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ఎమ్.నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచు ప్రభాకర్ రెడ్డి,వెన్నచేడ్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్,పిఏసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరిందర్ రావు,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆశన్న,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొట్యా నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్ నాయకులు ఆశి రెడ్డి,మోహన్ నాయక్,పులిందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,భగవంతు రెడ్డి,గుండాల చెన్నయ్య,సాలార్ నగర్ ప్రాజెక్టు చైర్మన్ కయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు అంచలంచెలుగా పరిష్కరిస్తున్న హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని శ్రీరామ్ నగర్, బాపు నగర్లలో గత నెలలో నీటి సమస్య ఉన్నదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే కమీషనర్, ఏఈ, డీఈ లతో మాట్లాడి ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా పూర్తి చేస్తానని హామీయిచ్చారు. అనంతరం శ్రీ రామ్ నగర్, బాపు నగర్ కాలనీ సభ్యులు నియోకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీనివాస్ రావు, సతీష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వర రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ వివాహ వేడుకల్లో పాల్గొన్న పలు పార్టీల నాయకులు..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన పులకరం వెంకటేశ్వర్లు సోదరుడు అశోక్ శిరీష వివాహ వేడుకలకు మండల అఖిలపక్ష నాయకులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అయిత గోని కృష్ణ గౌడ్ మామిడి పరుశరాములు అయితరాజు నాగరాజు మామిడి సుధాకర్ బోయపల్లి సైదులు గౌడ్ కొత్త నరేందర్ బొజ్జ నగేష్ కొత్త నాగార్జున్ భైరవుని యాదయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## జెకె సీడ్స్ వారి జెకె-99 పత్తి రకం ప్రదర్శన క్షేత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో జెకె అగ్రిజేనటిక్స్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పత్తి వంగడం జెకె సిహెచ్ -99 రకం ప్రదర్శన నిర్వహించారు. రైతు చెన్నయ్య మాట్లాడుతూ జెకె కంపెనీ వారి జెకె-99 పత్తి విత్తనం వేశానని ఈ వంగడం లో నూగు అధికంగా ఉండడం వల్ల చీడపీడలను తట్టుకోవడమే కాకుండా అధిక రోగనిరోధక శక్తిని కలిగి ఉందని అన్నారు. తాను 10 ఎకరాల్లో ప్రతి సాగు చేశానని లక్ష లోపే పెట్టుబడి అయిందని ఈ జెకె కంపెనీ వారి జెకె-99 రకం అధిక రోగ నిరోధక శక్తి ఉండడం వల్ల పిచ్చుకారీలు కేవలం రెండుసార్లు మాత్రమే చేశానని అన్నారు. ప్రతి చెట్టుకు దగ్గరి కాపు ఉందని ప్రతి చెట్టుకు దాదాపు 70 నుంచి 80 కాయలు ఉన్నాయని ప్రతి తీయడం కూడా చాలా సులువుగా ఉందని అన్నారు. జెకె కంపెనీ టెర్రిటరీ మేనేజర్ కొంగళ్ళ మహేష్ మాట్లాడుతూ ఈ జెకె-99 పత్తి రకం లో గింజ శాతం అధికంగా ఉండడం వల్ల పత్తి అధిక బరువు ఉండి రైతులకు లాభాలు తెచ్చిపెడుతుందని అయన తెలిపారు. ఈ వంగడం వాడడం వల్ల ఎకరానికి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అన్నారు. రైతులందరూ ఈ జెకె-99 రకం పత్తి వంగడాన్ని రైతులందరూ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజగిరి వెంకటేష్, డిస్ట్రిబ్యూటర్ గుండా అశోక్, రైతులు సత్తి, శ్రీశైలం, నాగరాజు, కేశవ్, విష్ణు,రాజు, నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మీసేవ ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. నవంబర్ 4 వ తారీఖు రోజున హైదరాబాద్ లోని ఆర్ టీ సి భవన్ నల్లకుంట లో నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐ టీ శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్నట్లు, జిల్లాలో ని అందరూ మీసేవ నిర్వాహకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు మంత్రి సహకారంతో కమిషన్ పెంపు,ఉచిత ఇంటర్ నెట్,ఉచిత కరెంటు, ఆరోగ్య భద్రత కార్డులు ,ఉచిత స్టేషనరీ తదితర డిమాండ్ లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, సొల్లూరి రాజేందర్, నాగుల మల్లేష్, బంక భూమేష్, తిరుపతి, సత్యనారాయణ,అజయ్, రామగిరి రాజు , రామకృష్ణ,మొభిన్,ఖలీల్, ఖదీర్, నవీన్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసి బాధితులకు అండగా బిజెపి మహాధర్నా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ అక్టోబర్: 25



బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన మూసి బాధితులు అండగా బిజెపి మహా ధర్నా, కార్యక్రమంలో పాల్గొన్న వారు హోం సహాయక మంత్రివర్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ , ప్రధాన కార్యదర్శి రవి నాయక్,ఎస్టి మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంకల దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క కు ఆహ్వానం అందించిన ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 25: ములుగు జిల్లా కేంద్రంలో, ఈ నెల 30 న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ములుగులోని క్యాంప్ కార్యాలయం లో మంత్రి సీతక్క ను ప్రత్యేకంగా కలిసి ఆహ్వాన పత్రిక ను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రమాణ స్వీకార మహోత్సవం కి తప్పకుండా హాజరు అవుతానని తెలిపారు.

## అపూర్వ బదిరుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటార్ మిషన్ బహుకరణ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని కాసరబాద క్రాస్ రోడ్ లో గల అపూర్వ బదిరుల అండ్ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాలలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని సూర్యాపేట పట్టణ దిగుమతి అమాలి యూనియన్ వారు ఆర్వో వాటర్ మిషన్ ఉచితంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.శుక్రవారం అపూర్వ బధిరుల పాఠశాల కరెస్పాండెంట్ బి మధునాచారికి వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. అనంతరం అమాలి యూనియన్ వారు ఆర్వో వాటర్ఫిల్టర్ ను సూర్యాపేట పట్టణ దిగుమతి హామాలి యూనియన్ బజార్ మూట అధ్యక్షులు భూపాలు, కార్యదర్శి సైదులు ప్రారంభించి మాట్లాడుతూ మాకు మా తాత ముత్తాతల సంపాదించిన ఆస్తులు లేవు, మేము కష్టార్జితం సంపాదించుకోని బ్రతకాలి సాటి మనిషిని ఇంకో చూడని ఈ రోజుల్లో పిల్లలు యొక్క తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని మానసిక వికలాంగుల మంచినీటినందించడం ఆనందంగా ఉందని వారు అన్నారు.కావున వారికి ప్రత్యేక అభినందనలు విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల యజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుక బాటుతనం పై ప్రజాభిప్రాయ సేకరణ..

## .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నవంబర్ 1న స్థానిక సంస్థల్లో వెనుక బాటుతనం పై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం ప్రభావాన్ని సమకాలిన, సున్నమైన అనుభ పూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 1 న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియ హల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు కుల సంఘాలు, సంచార జాతుల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను, అభ్యర్థనలను రాతపూర్వకంగా వెరిఫికేషన్ ఆఫ్ డేవిడ్ తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ కి సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## "బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సిఐ సోలోమన్ రాజులి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు (ఎం)

ఆత్మకూరు మండల పరిధిలో సింగారం గ్రామం మధిర శేరుబావీ దగ్గర నకిలీ బాబా వేషంలో వచ్చి వాకిటి మల్లారెడ్డి ఇంట్లో నగదు చోరీ జరిగిన సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటన నుద్దేశించి ప్రజలకు అవగాహన కోసం సిఐ సోలోమన్ రాజు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు బాబా వేషం ధరించి మాయమాటలతో ప్రజలకు చెబుతూ మీ కుటుంబ సభ్యులకు దోషాలు ఉన్నాయని, మీరు నష్టపోతారని,మీకు కుటుంబం కష్టాలు తప్పవని కల్లబొల్లి మాటలతో ప్రజలను దొంగ బాబాలు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని సిఐ సూచించారు. ఎవరైనా గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానస్పదంగా కనిపించీనట్లైన వెంటనే 100 కి లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందిచాలనీ తెలిపారు.

## ఎమ్మెల్యే విజ్జన్న కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్తున్న పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ని శాలువాతో సన్మానించి హరిపురం-కనగర్తి గ్రామాల మధ్య బిటి రోడ్ నిర్మాణం కోసం మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు సంఘం అధ్యక్షులు జైపాల్ రెడ్డి , పిట్టల రవి కుమార్.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ ,నాయకులు బైరి రవి , ఢిల్లీ శంకర్ , గుండేటి మధు , అమ్ముల బిక్షపతి , గాజుల శివశంకర్ , అసరి ఎర్రయ్య ,మద్దెల గట్టుయాదవ్.బొమ్మ మహేష్ గుండేటి మహేందర్ , కిష్టస్వామి,గంట రమేష్ , శంకరయ్య,రాజయ్య , శ్రీకాంత్ లక్ష్మారెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలములోని పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మందోల గూడెం,నేలపట్ల ఎస్ లింగోటం వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ప్రారంభించారు.రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు .26.10. 2024 రోజున 8.30నిమిషాలకు అంకిరెడ్డి గూడెం ,9 గంటలకు పంతంగి ,9.30 నిమిషాలకు గుండ్ల బావి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ ఎం.నాగరాజు సంఘము ఉపాధ్యక్షులు చేన్నగొని అంజయ్య గౌడ్ డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి పబ్బతి వెంకటేశం ,దుర్కకృష్ణ, బూర్గు కృష్ణారెడ్డి, చెన్నగొని వెంకటేశం బత్తుల శంకర్, తడక పారిజాతమోహన్,నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి యాట యోగానందం చప్పిడి లక్ష్మారెడ్డి, బి యాదగిరి సిహెచ్ శివకృష్ణ సిహెచ్ వెంకటేశం బి లింగస్వామి బి ప్రకాష్ రెడ్డి మల్లారెడ్డి ఏఈవో ఎం శంకర్ కార్యదర్శి వై రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జన్ను రవిని ఘనంగా సన్మానించిన జన్ను వంశస్తులు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 25: ములుగు జిల్లా కేంద్రంలోని, రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ములుగు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో రెండవ సారి ఎన్నిక కాబడిన జన్ను వంశస్థుడు జన్ను రవి మాదిగను, జన్ను వంశస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మా జన్ను వంశస్తుడైన జన్ను రవి ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో అనుభవిస్తూ జన్ను వంశస్తుల తరఫున సమాజానికి సేవ చేయాలని కోరారు.జన్ను వంశస్తులు జన్ను రఘు,జన్ను దేవేందర్,జన్ను శ్రీకాంత్, జన్ను రమేష్,జన్ను కుమార్,జన్ను సాంబయ్య, జన్ను సుమన్, కుల పెద్దలు ఇంజం కొమురయ్య, నద్దునూరి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మేడి నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మేడి నాగరాజు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ ఉంటూ తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మేడి నాగరాజు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ తో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు . గ్రేటర్ హైదరాబాద్ లో ఉన్న విద్యార్థుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు . ఈ సందర్భంగా మేడి నాగరాజు మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి మొట్ట మొదటి సారి షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తి కుమార్ మాదిగ ని నియమించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .

## భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు...



అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండం మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీసేవ కేంద్రాలకు ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ ఆక్ట్ రికవరీ ఫైల్స్ సమీక్షించిన అదనపు కలెక్టర్ వాటిపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల మొఖంలో చిరునవ్వు చూడడమే మా లక్ష్యం..



సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 /- రూపాయల బోనస్..

ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :

ఓదెల మండలం, కొలనూరు గ్రామంలో శుక్రవారం రోజున సింగిల్ విండో మరియు ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మీ విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతల అనే పదానికి తావు ఇవ్వమని స్పష్టం చేశారు. సీజన్లో కొనుగోలు కేంద్రాలలో తాలు తరుగు పేరుతో ఎక్కడైనా కటింగ్ చేస్తే రైతులు తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రానికి వస్తానని రైతులకు హామీ ఇచ్చారు. సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు ?500 /- రూపాయల బోనస్ చెల్లిస్తామని రైతులు ఎలాంటి సందేహాలకు పాల్పడవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి గారు రైతుల అభ్యున్నతి కోసం పాటు పడుతుందన్నారు. రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన ఉప్పెక్షించేది లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా రైతుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మరియు తహసీల్దార్లు, ఎంపీడీవో లు,ఏపిఎం లు, సీఈఓలు మరియు క, గోపు నారాయణ రెడ్డి,ఎదవెల్లి జైపాల్ రెడ్డి, ఆకుల మహేందర్,బైరి రవి గౌడ్, సమా శంకర్ , పిట్టల రవి, గుండేటి ఐలయ్య, సంతోష్,మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ప్రభుత్వం శిక్షణలు, ప్రోత్సాహకాలు అందిస్తూ

# అండగా నిలబడుతుంది: మంత్రి సీతక్క

## పార్టీలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం..

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్**





ములుగు అక్టోబర్ 25 : మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు, మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావు పేట మండలం, చాల్వాయి ఆదర్శ పాఠశాల లో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.అనంతరం చల్వాయి లోని ట్రైనింగ్ సెంటర్లో ఎస్ హెచ్ జి, మహిళలకు ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో కుట్టు మిషన్ 25 రోజుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రంను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా టీచర్ల యొక్క సమస్యలు పెండింగ్లో ఉంటే సీఎం గారు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమోషన్ ఇచ్చి, ట్రాన్స్ఫర్స్ చేయడం జరిగిందని అన్నారు. 60 రోజులలో నోటిఫికేషన్ ఇచ్చి దాదాపుగా 11,000 మందికి టీచరు ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత కూడా ఈనాటి ప్రభుత్వానిదే అన్నారు. ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆలోచనతో మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఆధునికమైనటు వంటి విద్య, కంప్యూటర్ విద్య అందాలానే ఉద్దేశం తో పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల ను ములుగు జిల్లా పిలువడం జారుతుందని అన్నారు. ములుగు అంటే వెనుకబడ్డ జిల్లా అని మనం చెప్పు కుంటున్నాము. కచ్చితంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకురావాలని అన్నారు. మానసిక ఉత్సాహం, ఉల్లాసం ధైర్యం, గౌరవించే మనస్తత్వం కూడా నేర్చుకో వాలని అన్నారు. పేదల పట్ల ప్రేమ కరుణ ఉండాలనీ ఆన్నారు. ప్రతి గ్రూపుకు రెండు లక్షల నుంచి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందనీ ఆన్నారు.ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పుచెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థుల లకు హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఉషా కంపనీ డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్, ఏపీడి, తహసిల్దార్, ఎంపీడీవో, ఏటీఎంలో, వివో లు, సిఏలు, మహిళా సంఘ సభ్యులుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమిషన్ క్రింద ఆయుష్ విభాగంలో ఖాళీలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి జిల్లా పరిధిలో జాతీయ ఆరోగ్యమిషన్ క్రింద ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యాదికారి-01, ఫార్మసిస్ట్-06, స్వీపర్ కమ్ నర్సింగ్ అర్డర్లీ-02 ల పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబందించిన ఫైనల్ మెరిట్ జాబితాను తేది. 26.10.2024 ఉదయం 11.00 గంటలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం, పెద్దపల్లి నందు నోటిస్ బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుంది మరియు జిల్లా వెబ్ సైట్ %ఝఝ.జూవసఞుజూఖశ్రీశ్రీఱ.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ% లో అందుబాటులో ఉంటుంది. జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత పత్రాలతో తేది. 26.10.2024 నుండి 28.10.2024 వరకు సమయం 05.00 గంటల లోపు పరిష్కరించుకోగలరు. ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 25: మారుమూల ప్రాంతాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ వద్ద రామాలయం చుట్టూ 5 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన కాంపౌండ్ గోడ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మాడల్ స్కూల్ ను మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి పాఠశాలల్లో విద్యార్థులకు అందుకున్న విద్యను గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థులకు కుర్చీలు, టేబుల్స్, ఫర్నిచర్ సరిపడలేవని, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి గ్రౌండ్ లెవెలింగ్, కాంపౌండ్ వాల్ లేదని ప్రిన్సిపాల్ మంత్రి కి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను పట్టింపు లేక విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని, మా ప్రభుత్వం విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగానికి దీటుగా పాఠశాల లను తీర్చుదిద్దుతున్నామని అన్నారు. ఉపాధ్యాయులు ఓపికగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని సూచించారు.జిల్లాలో అర్హులైన పేద వారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం పేదవాడి గురించి కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ఏదీ ఆగదని పేదవాడి కన్నీరు తుడవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో

## సీనియర్లకుస్థానం కల్పించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇందిరమ్మ కమిటీలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానం కల్పించాలని గోలన్ కొండ రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వేసిన ఇందిరమ్మ కమిటీ నీ రద్దు చేయాలని కోరారు .అందులో తన పేరు ఉందని చెప్పి తర్వాత సంబంధం లేని పార్టీకి కార్యకర్తలని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాను ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని తన తండ్రి కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేయడం జరిగిందని అన్నారు. కానీ తాను సిపిఎం పార్టీకి సంబంధం లేకుండా ఆ పార్టీలో కార్యకర్తని అని చెప్పడం తప్పు అని అన్నారు. ఇప్పటికైనా ఆ కమిటీని రద్దుచేసి,గ్రామ శాఖ అధ్యక్షుడిని తొలగించాలని కోరారు. తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోలన్ కొండ రాజయ్య సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా పేపర్ స్టేట్మెంట్ రావడంతో అతను ఆ పార్టీలోకి వెళ్లాడని అందుకే అతనికి ఇందిరమ్మ కమిటీలోకి తీసుకోలేదని అన్నారు .తాను కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయినా కాంగ్రెస్ పార్టీలో కాకుండా సిపిఎం పార్టీలో తిరుగుతున్నాడని అందుకే అతని కమిటిలోకి తీసుకోలేకపోయామని అన్నారు. తాను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తని చెప్తున్నాడు కాబట్టి రానున్న రోజుల్లో ఏదైనా అవకాశం ఉంటే స్థానం కల్పిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మూల రాజిరెడ్డి ,కంసాని బుచ్చిరెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి ,స్థానిక రాజు, పచ్చ పురం రాజు, మేకల మహేష్, మల్లయ్య, జంగమల్లేశా, దొమ్మాట నరసయ్య, సత్తయ్య, దొమ్మాట శ్రీను, సిద్ధులు, బుచ్చిరెడ్డి ,సిద్దయ్య ,కొమ్మ సిద్దయ్య ,పయ్యవుల శ్రీను, నర్సింలు ,కిష్టయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రోటోకాల్ పాటించండి..

## ప్రోగ్రాం ఉందన్నారు క్యాన్సిల్ అయింది అన్నారు

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే పల్లా

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ నియోజకవర్గం ,బచ్చన్న పేట మండలకేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం మండలం కు సంబందించిన 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణి చేశారు. అంతకుముందు మంత్రి వస్తున్నారని అధికారులు చెప్పడంతో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తిరిగిపోవాలని చెప్పడంతో మహిళలంతా ఇంటిదారి పట్టారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు తహసిల్దార్ ను ఎందుకు పంపిస్తున్నారని కోరగా ఎమ్మెల్యే రావడం లేదు,మంత్రి వస్తున్నారు. అనే సాకుతో సమాధానం ఇచ్చారు.ఎమ్మెల్యే వచ్చి తహసీల్దారులు నిలదీయగా అలా మేము చెప్పలేదు సార్ చెక్కులను పంపిణీ చేద్దామని అనడంతోలబ్ధిదారులంతా ఒకేసారి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రోటో కాల్ పాటించాలని ఎమ్మెల్యే మండిపడ్డారు. అన్ని నియోజకవర్గాల్లో ఏ విధంగా ప్రోటోకాల్ పాటిస్తున్నారో ఇక్కడ కూడా అదే విధంగా పాటించాలని కోరారు. తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్ లో ఉచిత వైద్యంకొనసాగుతుందన్నారు.పార్టీలకతీతంగా దవాఖానలో వైద్య సేవలు కొనసాగుతాయనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఇర్రి రమణారెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, కల్లూరి అనిల్ రెడ్డి, గంగం సతీష్ రెడ్డి, కనకయ్య గౌడ్ ,కృష్ణంరాజు , వడ్డేపల్లి మల్లారెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, వేణు, షబ్బీర్,యకం రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు రాధా తదితరులు పాల్గొన్నారు.

